

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# అంగన్‌వాడీలకు స్మార్ట్ ఫోనులు పంపిణీ చేసిన "ఆనం"





**చేజర్ల డిసెంబర్ 28 ప్రభాతవార్త** అంగన్‌వాడీ కేంద్రాలలో విద్యను మరింత అభివృద్ధి చేసి కార్యక్రమంలో భాగంగా చేజర్ల మండలంలో ఆదివారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అంగన్‌వాడీ కార్యకర్తలకు స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు చేజర్ల ,ఆత్మకూరు, ఏఎస్‌పేట, సంఘం మండలాలకు కలిపి 266 మందికి స్మార్ట్ ఫోన్‌లు అందజేశామన్నారు. మర్రిపాడు అనంతసాగరం మండలాలలో 160 మందికి స్మార్ట్‌ఫోన్లు అందజేస్తామన్నారు. అంతకుముందు ఆయన చేజర్ల రోడ్డునుండి నడిగడ్డ అగ్రహారం వరకు 60 లక్షలతో నిర్మించిన సిమెంట్‌రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఐసిడిఎస్ పిడి హేమాసుజన్,ఆత్మకూరు ఆర్‌డిఓ బి.పావనీ, ఎంపిడిఓ అమర్, తహసిల్దారు మస్తానయ్య, ఆత్మకూరు నియోజకర్గం సీనియర్‌నాయకులు తాళ్లూరు గిరినాయుడు, ఎంపిపి తూమాటి విజయ్‌బాస్కర్‌రెడ్డి, తెలుగుదేశం సీనియర్‌నాయకులు,మాజీ ఎంపిపిలు అన్నలూరు శ్రీనివాసులునాయుడు,రావి పెంచలరెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యాక్షులు బత్తల కృష్ణయ్య, తెలుగుదేశం పార్టీ మండల అద్యక్షులు షేక్.సిరాజ్‌ద్దీన్, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తలపలనేని జయంతులునాయుడు, సోసైటీ అద్యక్షులు బోదళ్ళ వీరరాఘవరెడ్డి, సీనియర్ నాయకులు అచ్చాల నారాయణరెడ్డి,రావి లక్ష్మీనరసారెడ్డి, చీర్ల వెంకటేశ్వర్లు, గోనుగుంట రాంబాబు, ఉడతా పెద్ద హాజరత్తయ్య, దౌపాటి రవీంద్రనాయుడు, మండల అధికారులు, కూటమి నాయకులు పాల్గోన్నారు.

# మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం




**కావలి, డిసెంబరు 28, ప్రభాతవార్త** మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని వారి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి తెలియజేశారు. కావలి మండల మహిళా సమాఖ్య 20వ వార్షికోత్సవాన్ని ఆదివారం మహిళా సమాఖ్య కార్యలయం నందు ఏపిఎం క్రిష్ణా రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహజంచడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గోని డిఆర్‌ఎడిఏ సౌజన్యంతో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి పోదుపు మహిళలకు చెక్కులు పంపిణీ చేసి ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని మహిళలు ఆర్ధికంగా బలపడితే కుటుంబాల, సమాజం, రాష్టం అభివృద్ధి చెందుతాయాని చేప్పారు. కావలి నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి అండగా వుంటానని తెలియజేశారు. రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో కావలి నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందబోతోందని తెలిపారు. కావలి మండలంలో త్వరలోనే కోత్త రోడ్లకు శ్రీకారం చుట్టబోతున్నామని ప్రకటించారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఏ అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులు, పోదుపు సంఘాల ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు పాల్గోన్నారు.

# నగరంలో హ్యాపీ సండే



**నెల్లూరు కార్పోరేషన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో హ్యాపీ సండే అనే వినూత్నమైన కార్యక్రమాన్ని స్థానిక 11వ డివిజన్ ఎన్‌టిఆర్‌నగర్ స్రవంతి స్కూల్ సమీపంలో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు నగరపాలక సంస్థ కమీషనర్ వై.ఓ.నందన్ హాజరయ్యారు. కార్యక్రమంలో భాంగా ఏర్పాటు చేసిన శ్రీను మ్యాజిక్‌షో, మిమిక్రి, టగ్‌ఆఫ్‌వార్, మ్యూజికల్ ఛైర్స్, లెమన్‌స్పూన్ ఆటలతో నగరపాలక సంస్థ వివిధ విభాగా అధికారులు, సిబ్బంది స్థానిక ప్రజలు, ఆర్‌ఎస్‌ఆర్.స్కూల్ విద్యార్థులు ఆటలపాటలతో అలరించారు. ఈ సందర్భంగా వేదికపై చిన్నారులు, పెద్దలు చేసిన సినీ నృత్యాలు ప్రేక్షకులు హోరెత్తించి కేరింతలు పట్టించాయి. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ పట్టణ పురశాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆలోచనలతో రూపొందించిన ఈ కార్యక్రమంల మంచి ఆదరణ పొందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి ఆదివారం నగరంలోని వివిధ ప్రాంతాలలో హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహించి స్థానిక ప్రజలను అలరించనున్నామని తెలిపారు. దైనందిన జీవితంలో వారం మొత్తం చేసిన శ్రమను మర్చిపోయి ఉల్లాసంగా గడిపేందుకు హ్యాపీ సండే కార్యక్రమాన్ని అమలు చేసి విజయవంతంగా నిర్వహించబోతున్నామని కమీషనర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ అరుణ, ప్రజాప్రతినిధులు, నెల్లూరునగరపాలక సంస్థ అడిషనల్ కమీషనర్ హిమబిందు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, వార్డు సచివాలయం కార్యదర్శులు, సిబ్బంది పాల్గోన్నారు.

## పౌరుల కోసమే ఫిర్యాదుల వేదిక

# తహశీల్దారు స్ఫూర్తి రెడ్డి



**కొడవలూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** స్థానిక తహశీల్దారు కార్యాలయంలో సోమవారం జరిగే ప్రజా సమస్యల ప్రజావేదిక పరిష్కార కార్యక్రమం నిర్వహించడం జరుగును మండల ప్రజలు స్వచ్ఛందంగా సమస్యలను తెలుసుకోవచ్చు అని తహశీల్దారు కె. స్ఫూర్తి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పౌర ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో వివిధ శాఖ, గ్రామ రెవెన్యూ అధికారులు హాజరవుతారు. ప్రజలు వారి సమస్యలపై అర్జీలను అందజేసి పరిష్కారం చేసుకోవాలని కోరారు.

# రౌడి షీటర్లకు సిఐ శ్రీనివాసులురెడ్డి కౌన్సిలింగ్



**బుచ్చి డిసెంబర్ 5 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం పోలీస్‌స్టేషన్‌లో రౌడి షీటర్లకు సిఐ శ్రీనివాసులురెడ్డి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి మంచి జీవితానికి అలవాటు పడాలని సూచించారు. ఇకపై ఇతరుల వ్యక్తిగత లేదా సామాజిక శాంతి భద్రతలకు భంగం కల్పిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కౌన్సిలింగ్ అనంతరం పలువురు రౌడి షీటర్లు ఇకపై సన్మార్గంలో నడుస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, డిసెంబరు 28, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 4407 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 74.139టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్‌ఎఫ్‌సికి 200, ఎన్‌ఎఫ్‌సికి 100, పెన్నా డెల్టా 0, కండలేరు వరద కాలువకు 2000 క్యూసెక్కులు, పెన్నా నదికి2650 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం100.055మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# ఆత్మకూరులో 144.5కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు

## - రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి "ఆనం"





**ఆత్మకూరు, డిసెంబరు 28, ప్రభాతవార్త :** ఆత్మకూరు నియోజకవర్గంలో పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖాల ద్వారా సుమారు 144.5కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలంలోని వాసిలి గ్రామంలో జాతీయ రహదారి నుంచి వాసిలి గ్రామం వరకు సుమారు 49లక్షల రూపాయలతో పంచాయతీరాజ్ శాఖ ద్వారా నిర్మించనున్న సిసి రోడ్లకు మంత్రి ఆనం శంఖుస్థాపన చేశారు. అనంతరం పూర్తయిన రోడ్లను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జలజీవన్ మిషన్ ద్వారా ఆత్మకూరు మండలంలో 19కోట్ల రూపాయలతో 76పనులను ప్రారంభించామన్నారు. కొన్ని టెండరు ప్రక్రియ సాగుతుందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో 336 పనులకు 65కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో 1.4కోట్ల రూపాయల నిధుల కొరత ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వడ్డీలు చెల్లిస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందన్నారు. నియోజకవర్గ పరిధిలో సుమారు 5లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను మరమ్మత్తులు చేయడం జరుగుతుం దన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలద్వారా చివరి ఆయకట్టు భూములు కూడా వ్యవసాయ ఆమోదయోగ్యం పొందడం హర్షణీయమన్నారు.

రాష్ట్రంలో అనేక లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు నిధులు మంజూరు చేశారన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవసాయంలో అంతర్భాగమన్నారు. మరికొన్ని నూతన పథకాలను కూడా ప్రారంభిస్తామన్నారు. ఎన్‌డిఏ చేసిన వాగ్దానాల మేరకు అభివృద్ధి పనులు చేపడతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సూపర్‌సిక్స్ పథకంలో భాగంగా ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్లు అందజేస్తుందన్నారు. ఈనెల 31వ తేదీనే పెన్షన్ పంపిణీ చేస్తామన్నారు. ఇంటింటికి మూడు గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదనంగా నూతన గ్యాస్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందని, అదనంగా నూతన గ్యాస్ కనెక్షన్ 200ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిందన్నారు. నియోజకవర్గ పరిధిలో 761 పనులకు 50కోట్ల 72లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు నియోజకవర్గ ప్రజల శ్రీకారం చుట్టి పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. 9బిటి రోడ్లు 47కిలోమీటర్ల మేర ఏర్పాటు చేసేందుకు 26.9కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారన్నారు. వాసిలి ఎస్సీ కాలనీలో 69.3లక్షల రూపాయలతో తాగునీటి పథకాన్ని ఏర్పాటు చేస్తా మన్నారు. మండల పరిధిలో జలజీవన్ మిషన్‌కింద 76.19కోట్ల రూపాయలతో టెండర్ల ప్రక్రియ పూర్తయిందని నియోజకవర్గ పరిధిలో 336 పను లకు 6588 లక్షల రూపాయలతో శ్రీకారం చుట్టా మన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారి బి.పావని, మండల రెవెన్యూ అధికారి పద్మజ, మండల అభివృద్ధి అధికారి, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, స్థానిక అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కళ్ల జోళ్ళు పంపిణీ చేసిన మంత్రి "ఆనం"





**చేజర్ల డిసెంబర్ 29 ప్రభాతవార్త** చేజర్ల మండలం మామూడూరు గ్రామంలోని అబ్బూరి మహాలక్ష్మీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో కిమ్స్ పౌండేషన్ అండ్ రీసర్చ్ సెంటర్,అచల గ్రూప్ ఆదివారం సంయుక్తంగ ఏర్పాటు చేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కళ్ళ జోళ్ళను రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పంపిణి చేశారు. కిమ్స్ ప్రతినిదులు అచల గ్రూప్ ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతు 30 వేల రూపాయాలు విలువైన ఏఇ కళ్ళ జోళ్ళు పరికరాలను తొలి విడతగా నెల్లూరు జిల్లాలోని మామూడూరు గ్రామంలో 220 మందికి అందజేయడం గొప్ప విషయమని అన్నారు.కళ్ళ జోళ్ళు నిర్వహణలో కిమ్స్ ప్రతినిదులు ఆచల గ్రూప్ ప్రతినిదులు సంయుక్తంగా కొన్ని రోజులు పాటు కళ్ళ జోళ్ళ నిర్వహణ పై శిక్షణ ఇస్తానని ముందుకు రావడం గొప్ప విషయమని అన్నారు. అంగవైకల్యం కలిగిన వారు సహజంగా వారి తల్లిదండ్రులను లేదా దేవుని పై నిందలు మోపుతుంటారని అంతే కాకుండా మరోకరి సహాయంతో వారి పనులు చేసుకుంటారని అన్నారు.అయితే నేడు అంధత్వం కలిగిన వారికి ఎలాంటి సహాయకులు లేకుండా నేరుగా వారి పనులు చేసుకోవడానికి ఏఇ గ్లాసులు ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. ఈకార్యక్రమం ఏర్పాటులో కిమ్స్ సిబ్బంది,అచల గ్రూప్ సిబ్బంది కృషి అభినందనీయమని అన్నారు. జనజీవన స్రవంతి లో కలవాలని ప్రతి ఒక్క అందునికి ఒక కలగా ఉంటుందని నేడు ఆకల కళ్ళ జోళ్ళ ద్వారా తీరనుందని అన్నారు. ఏఇ కళ్ళ జోళ్ళు ఏర్పాటు ద్వారా చాలెంజ్ విసరడం జరిగిందని అన్నారు.నెల్లూరు జిల్లాలోని మామూడూరులో తొలిసారిగా ఏఇ కళ్ళజోళ్ళు కందించే కార్యక్రమాన్ని కిమ్స్ సంస్ద,ఆచల గ్రూప్ ఏర్పాటు చేయడం శుభపరిణామమని అన్నారు. తొలుత తెలంగాణా లోని హైదరాబాద్‌లో ఆనాటి గవర్నర్ చేతులు మీదుగా వందమందికి కళ్ళ జోళ్ళు అందచేయడం జరిగిందని అనంతరం శ్రీకాకుళంలో ఈసేవ కార్యక్రమం చేపట్టి నేడు నెల్లూరు జిల్లా చేజర్ల మండలం మామూడురు గ్రామంలో తొలిసారిగా నిర్వహించడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏఇ బెస్టు స్మార్ట్ డిజైన్ గ్లాసులను అందులకు ఇవ్వాలని సంకల్పంచి ముందుకు రావడం గొప్ప విషయమిని అన్నారు. సుమారు జిల్లా వ్యాప్తంగా 2746 మంది రిజిష్టర్ అయి ఉన్నారని ఆయన తెలిపారు. బొల్లినేని క్రిష్ణయ్య సుపరిచితుడని ఆయన సహకారంతో సంగం బ్రిడ్జిని ఏర్పాటు చేయడం జరిగిందని అంతేకాకుండా వారి సలహాలు సూచనలు మేరకు నెల్లూరులో వైద్యశాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.రాపూరు నియోజకర్గం గతంలో ఉండేదని కొన్ని రాజకీయ పరిణామాల నేపద్యంలో నియోజకర్గం పునర్వభజనలో భాగంగా రాపూరు ను తొలగించడం జరిగిందని అన్నారు. అయినా కూడా ఆత్మకూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచి ఆర్ధిక మంత్రిగా రావడం జరిగిందని అన్నారు. అప్పుడు సంగం బ్యారేజి ప్రభుత్వ వైద్యశాల నెల్లూరులో ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అంచల వారిగా 150 సీట్లతో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశామన్నారు.సంగం బ్యారేజి ఏర్పాటు ద్వారా చేజర్లకు వెళ్ళేందుకు సులభ తరమైందని తెలిపారు.శ్రీకాకుళంలో వైద్యకళాశాలతోపాటు వైద్యశాల ఉన్నప్పటికి నేడు నెల్లూరులో ఈ కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయమని అన్నారు. కిమ్స్ పౌండేషన్ అండ్ రీసర్చి ఇన్‌స్ట్యూట్ చైర్మన్ బొల్లినేని క్రిష్టయ్య మాట్లాడుతు మహాభారతంలో దృతరాష్టుడు శ్రీకష్ణుని విశ్వరూపం చూడాలని శ్రీకృష్ణుని కోరి శ్రీకృష్ణుని విశ్వరూపం చూడడం జరిగిందని తెలిపారు. అదే విధంగా అందులకు ఆర్ధిఫిషయల్ కళ్ళ జోళ్ళు అందచేయడం వారి ప్రకృతిని వీక్షించే విధంగా చేయడం గొప్ప విషయమని తెలిపారు. ఎన్నో సేవాకార్యక్రమాలు చేపట్టినప్పటికి ఈరోజు చేపట్టిన కార్యక్రమం చాలా తృప్తిని ఇచ్చిందని తెలిపారు. అదే విధంగా రానున్న రోజులలో కిమ్స్ పౌండేషన్ అచల గ్రూప్ సంయుక్తంగ జిల్లా వ్యాప్తంగా అందులకు కళ్ళ జోళ్ళు అందజేయడంతోపాటు క్షేత్రస్ధాయిలో వాటి నిర్వహణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అచల గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ రవితేజా ఏఇ కళ్ళ జోళ్ళ పనితీరును నాలుగు విధాలుగా వివరించారు.వస్తువులను గుర్తించడం, ముఖాలను గుర్తించడం,చదవాడినికి సహాయకారిగా ఉండడం సురిక్షత ప్రయాణినికి సహాయపడే విధంగా ఏఇ గ్లాసులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఏఇ కళ్ళ జోళ్ళ నిర్వహణపై డెమో నిర్వహించి వివరించారు.ఈ సందర్భంగా నేషనల్ పెడిరేషన్ ఆప్ బ్లైండ్ సంస్ద నుండి వెంకటరావు నేషనల్ పెడరేషన్ ఆప్ బ్లైండ్ జిల్లా సెక్రటరీ కోటేశ్వరరావు,విజువలీ చాలెంజడ్ ఆసోసియేషన్ ప్రతినిధి తదితరులు మాట్లాడుతు ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయమని వారి సంతోషాన్ని వెళ్ళబుచ్చారు. ఆత్మకూరు ఆర్‌డిఓ బి.పావనీ, ప్రముఖ వైద్యనిపుణులు బొల్లినేని బాస్కరరావు, బొల్లినేని శ్రీనివాసులు, ఆత్మకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాళ్ళూరి గిరినాయుడు, బొల్లినేని ఆసుపత్రి సిబ్బంది, ఆచలా గ్రూప్ సిబ్బంది,అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# క్షతగాత్రురాలి ప్రాణాలు కాపాడిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**బుచ్చి డిసెంబర్ 29 ప్రభాతవార్త** కత్తి పోట్లకు గురై రక్తపు మడుగులో ఎవ్వరు దిక్కులేని క్షతగాత్రురాలిని కార్పోరేట్ హాస్పటల్‌లో వైద్యం అందించి బ్రతికించారు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,స్వీకరించిన కధనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బుచ్చిరెడ్డిపాళెం రాఘవరెడ్డి నగర్ కాలనీకి చెందిన హాసీనా, ఆత్మకూరుకి చెందిన సుభానికి 8 సంవత్సరాల క్రితం వివాహం అయింది. వారికి ఇద్దరు పిల్లలున్నారు. వీరిద్దరి మద్య మనస్పర్ధలు వచ్చి హాసినా పుట్టింటికి వచ్చేసింది. అయితే సుబాని అప్పుడప్పుడు వచ్చి ఆమెతో మాట్లాడి పోతుండే వాడు.ఈ నేపద్యంలో సుభాని శనివారం రాత్రి వూటుగా మద్యం సేవించి హాసీనాను బయటకు పిలిచి గొడవ పెట్టుకున్నాడు. కత్తితో పుట్టలో పొడిచాడు. విషయం తెలుసుకున్న సిఐ శ్రీనివాసులురెడ్డి సంఘటనా స్దలానికి వెళ్ళి ఆమెను బుచ్చిరెడ్డిపాలెం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొని వెళ్లారు.బుచ్చి వైద్యశాల వారు నెల్లూరు జిజిహెచ్‌కి తీసుకొని వెళ్ళమన్నారు.అయితే ఆదివారం కావడంతో అక్కడ వైద్యులు లేకపోవడంతో వారు ప్రవేటు హాస్పటల్‌కి తీసుకొని వెళ్ళమని సూచించినట్లు తెలిసింది.

ప్రవేటు హాస్పటల్‌లో 2 లక్షలు అవుతుందని చెప్పడంతో బాధితులు తమ దగ్గర డబ్బులు లేవని లబోదిబోమన్నారు. ప్రధమ చికిత్స వరకు 3 వేలు కట్టమని ప్రవేటు వైద్యశాల వారు చెప్పారు.అవి కూడా వారి వద్ద లేవు. వెంటనే సిఐ శ్రీనివాసులు రెడ్డి వారి పరిస్దితిని గమనించి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి పోన్ చేయగా అమె ఇతర దేశంలో ఉన్నప్పటికి వెంటనే స్పందించిన ఆమె సీనియర్ నాయకులు కమలాకర్‌డ్డికి చెప్పి క్షతగాత్రు రాలని కార్పోరేట్ వైద్యశాలలో చేర్పించారు. వైద్యానికి ఎంత ఖర్చు అయినా ఇస్తామని చెప్పడంతో ఆమెకు వెంటనే కార్పోరేట్ హాస్పటల్‌లో వైద్యం ప్రారంభించారు. బాధితులు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాపాలిట దేవత అంటు కన్నీటి పర్యంతం అయ్యారు. ఇంత చొరవ చూపిన సిఐ శ్రీనివాసులు రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. సిఐ శ్రీనివాసులురెడ్డి బాధితులకు అండగా హెడ్‌కానిస్టే బుల్ ఆదినారాయణను వారికి తోడుగా ఏర్పాటు చేశారు. హ్యాట్స్‌ప్‌టు ఎమ్మెల్యే, సిఐ అని ఆప్రాంత ప్రజలు అంటున్నారు. కమలాకర్‌రెడ్డి కూడా ఎప్పటి కప్పుడు డాక్టర్ల ద్వారా పరిస్దితి తెలుసుకుంటున్నారు. ఏది ఏమైన ప్పటికి ఇద్దరు బిడ్డలకు తల్లి దూరం కాకుండా కాపాడిన వీరందరికి హాట్సాప్ అంటున్నారు ఆప్రాంత ప్రజలు.

# మారితేనే మీకు భవిష్యత్తు ఉంటుంది



**కోవూరు, డిసెంబరు28 ప్రభాతవార్త :** కోవూరు స్టేషన్ పరిధిలో రౌడీలుగా, కేడీలుగా, అనుమానితులుగా రికార్డుకెక్కిన వారు ఇకనైనా తమ తీరు మార్చుకుంటే వారికి భవిష్యత్తు ఉంటుందని కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి అన్నారు. కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జిల్లా పోలీసు ఉన్నతాధికారుల మేరకు రౌడీ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా ఈ విధంగా రికార్డుకెక్కిన వారు తమ తీరు మార్చుకుని ముందుకు సాగితేనే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎస్సై ముత్యాలరావు, తదితరులు ఉన్నారు.

# రెండేళ్లుకిపైగా నిలిచిపోయిన స్థానికసంస్థల సభ్యుల గౌరవవేతనం

## మండిపడుతున్న ప్రజాప్రతినిధులు






**కందుకూరు డిసెంబరు 28,ప్రభాతవార్త** స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల గౌరవవేతనం గత రెండేన్నర ఏళ్లుగా చెల్లించలేదు.దీంతో పలువురు సభ్యులు మండిపడుతున్నారు.ప్రభుత్వపనితీరుపై ఆసహనం వ్యక్తం చేస్తున్నారు.కందుకూరు డివిజన్‌లో కందుకూరు, వలేటివారిపాలెం,లింగసముద్రం,ఉలవ పాడు,గుడ్లూరు మండలాలు ఉన్నాయి. ఈ మం డలాలలో 50మందికిపైగా ఎంపీటీసీలు,5గురు జెడ్పీటీసీలు, మరో 5గురు ఎంపీపీలు ఉన్నారు.వీరికి ఎంపీపీకి,జెడ్పీటీసీకి నెలకు రూ.6వేలు,ఎంపీటీసీకి రూ.3వేలు చొప్పున చెల్లించాల్సి ఉంది.అయితే వీరికి సకాలంలో చెల్లించకపోవడంతో పలువురు ఆవేదన చెందుతున్నారు.ప్రతి ఉద్యోగి క్రమం తప్పకుండా నెల నెలా జీతాలు తీసుకుంటున్నప్పటికిని తమకు చెల్లించకపోవడమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.వీరంతా గత నాలుగేళ్లకిపైగా విధుల్లో ఉన్నారు.అయితే వీరికి గత ప్రభుత్వ హయాంలో కేవలం ఏడాదిపాటు మాత్రమే గౌరవవేతనం చెల్లించారు. ఆ తరువాత నుంచి ఇప్పటి వరకు గౌరవ వేతనం చెల్లించలేదు.రిజర్వేషన్ ప్రాతిపదికిన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాలనుంచి సుమారు సగానికి పైగా ఇందులోఉన్నారు. వీరంతా జీతాలు/ గౌరవవేతనంపై ఆదారపడినవారే. దీర్ఘకాలం జీతాలు చెల్లించకపోవడం పట్ల పలువురు ఆవేదన చెందుతున్నారు.

**ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటు:** గుడ్లూరు ఎంపీపీ ప్రజాస్వామ్యంలో చేసిన పనికి వేతనం లేదా గౌరవ వేతనం సకాలంలో చెల్లించకపోవడం చట్టరీత్యా నేరము. ఇలాంటి వ్యవస్థలో మనము ఉన్నప్పటికిని రెండున్నరేళ్లుగా చెల్లించకపోవడం సిగ్గుచేటని గుడ్లూరు మండల పరిషత్ అధ్యక్షుడు పులి రమేష్ అన్నారు.వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రెండున్నరేళ్లుగా చెలింపు నిల్ -పోలినేని పాలెం ఎంపీటీసీ రవీంద్ర ఒకటికాదు రెండు కాదు దాదాపు 25నెలలుగా గౌరవవేతనం చెల్లించక పోవడం దుర్మార్గమని వలేటివారిపాలెం ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర అన్నారు.స్థానిక సంస్థలలో రిజర్వేషన్ ప్రాతిపదికిన ఎంపికైనా అనేక మంది ఎన్నో ఇబ్బందులుకు గురవుతున్నా పట్టించుకోకపోవడం దారుణమని పోలినేనిపాలెం ఎంపీటీసీ రవీంద్ర అన్నారు.

**పదవీకాలం ముగుస్తుంది:** వరలక్ష్మి ఎంపీటీసీ పూరేటిపల్లి,గుడ్లూరు మండలంలగత 2021లో ఎంపీటీసీగా ఎంపికైనాము.మరో 9నెలల్లో తమ పదవీకాలం ముగియనుంది. అయినా పాలకులుకు చీమకుట్టినట్లయినా లేదు.తమ కిందపనిచేసే ఉద్యోగులకు నెలనెలా జీతాలు ఇస్తున్నారు .ఉద్యోగులను సకాలంలో పనిచేయించే మాకు మాత్రం చెల్లింపులు లేవు. ఇదెక్కడిన్యాయమని గుడ్లూరుమండలం పూరేటిపల్లి ఎంపీటీసీ వరలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు.

**బిల్ పెడుతున్నాం: ఎంపీడీవో శంకరరావు** ప్రజాప్రతినిధులుకు నెలనెలా గౌరవవేతనం చెల్లింపు నిమిత్తం బిల్ పెడుతూనే ఉన్నామని వలేటి వారిపాలెం ఎంపీడీవో వై శంకరరావు తెలిపారు. ట్రజరీలో పెండింగులో ఉందని ఆయన అన్నారు.

# ఎక్కడపడితే అక్కడ చెత్త కుప్పలు

- ఆనవాళ్లే కనిపించని సంపద సృష్టి కేంద్రం
- చెరువులో సంచులతో కనిపించిన చికెన్ వ్యర్థాలు
- చిత్తశుద్ధి లేకనే చెత్త సమస్యలు
- పట్టణం చుట్టూ చెత్తకుప్పలే.. మురుగునీటి నిల్వలతో డ్రైనేజీ
- పట్టపగలే దోమల స్వైర విహారం
- చెంబుకు శవయాత్ర జరిగినా ఆగని దోమల దండయాత్ర
- కొత్త కొత్త వైరస్‌లు, వ్యాధులు భయబ్రాంతులకు గురి చేస్తున్నా ఏ మాత్రం చలనం లేని అధికారులు
- సంపద సృష్టి కేంద్రాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలు
- పట్టణంలో డ్రైనేజీ దెబ్బ శివారులో చెత్తదిబ్బ.. నరకంలో ప్రజలు




**ఉదయగిరి, డిసెంబర్ 28, ప్రభాతవార్త** రాష్ట్రాన్ని అత్యంత పారిశుధ్యంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వాలు వివిధ పథకాలను ప్రవేశపెడుతూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుంటే ఉదయగిరిలో మాత్రం క్షేత్ర స్థాయిలో పారిశుధ్య నిర్వహణ అధమ స్థాయిలో నిలుస్తోంది. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా పారిశుధ్యం అడుగంటింది. పారిశుధ్య కార్మికులు రోడ్లను అయితే ఊడుస్తున్నారు కానీ సేకరించిన చెత్తను పట్టణ శివారు ప్రాంతాల్లో ఎక్కడపడితే అక్కడ డంప్ చేస్తున్నారు. పట్టణాన్ని ఆనుకొని సుమారుగా 20 ప్రాంతాల్లో పెద్ద ఎత్తున చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. ఉదయగిరి పట్టణం చుట్టూ వ్యర్థాల దిబ్బలే. హైవే రోడ్డుకు అటు ఇటు వైపులా చెత్తను డంపింగ్ చేస్తున్నందువల్ల పందులు స్వేచ్ఛగా సంచరిస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. పట్టణ శివారులో చెత్తదిబ్బ చూస్తుంటే పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. పట్టణంలో సిమెంట్ రోడ్లు నిర్మించి సైడు కాలువలు నిర్మించనందువలన ఇళ్లలోని వ్యర్థ నీరు, వర్షపు నీరు కలిసి రోడ్లపై ప్రవహిస్తుంటాయి. డ్రైనేజీ కాలువలు సక్రమంగా లేనందున ప్రధాన వీధితో కలిసి అన్ని వీధుల్లో ఇదే పరిస్థితి. డ్రైనేజీ నెట్వర్క్ సక్రమంగా లేకపోగా ఇళ్లలోని వ్యర్థాలు దుకాణదారులు షాపులలోని వ్యర్థాలను కాలువల్లో పారవేస్తున్నందువల్ల అవి నీటి ప్రవాహాన్ని అడ్డగించడమే కాకుండా మురుగునీటిని భూమిలోకి ఇంకడం లేదు. దాంతో కాలువలు పక్కన వెళ్లే వారికి దుర్గంధం, కంపు భరించలేని విధంగా ఉంటోంది. మురికి కాలువలు, చెత్త కుప్పలు దోమలకే గాక అడవి పందులకు కూడా ఆవాసాలుగా మారాయి. సాయంత్రాలు, రాత్రుల్లే గాక పట్టపగలే దోమలు కుదుతున్నాయి. ఎక్కడా ఒక్క నిమిషం కూర్చోవడానికి గాని, నిలబడడానికి గాని దోమలు అవకాశం ఇవ్వడం లేదు. పందులు కూడా పట్టపగలే స్వేచ్ఛగా వీధులలో సంచరిస్తూ ఉంటాయి. ఉదయగిరిలో గ్రామాల్లో చెత్తను ప్రాసెస్ చేసే అవకాశం లేనందువల్ల ఎక్కడ చూసినా చెత్త దంపింగే కనిపిస్తోంది. ఉదయగిరి చుట్టు పక్కల సుమారుగా 30 వేల టన్నుల చెత్త పొగుబడి ఉంటుందని అంచనా. దీంతో చెంబుకు శవయాత్ర చేసినా దోమల దండయాత్ర ఆగడం లేదు. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటున్నారు. సీజనల్ వ్యాధులు విజృంభించకుండా ఉండేందుకు మురుగును తొలగించి దోమల నివారణ చర్యలను చేపట్టడం లేదు. ఫాగింగ్ చేయడం అనేది పూర్తిగా మరిచిపోయారు. అప్పుడప్పుడు బ్లీచింగ్ మాత్రం చల్లుతుంటారు. పట్టణంలో దోమల నివారణకు పంచాయతీ వారు ఫాగింగ్ చేస్తున్నారా అని ప్రజలను అడిగితే ఫాగింటే అంటే ఏమిటని వారు ఎదురు ప్రశ్నించారు. ఉదయగిరి పట్టణంలో గ్రామాల్లో చెత్త సమస్య కాక డ్రైనేజీ వ్యవస్థ కూడా సక్రమంగా లేనందువల్ల ఇళ్ల నుంచి వచ్చే నీరు, వర్షపు నీరు రోడ్లపై ప్రవహించి ఖాళీ స్థలాల్లో నిల్వ ఉంటూ మురికి నీరుగా మారుతోంది. దీని వల్ల దోమల బెడద మరింత తీవ్రమవుతోంది. చెత్త వ్యర్థాల బాధను తొలగించి వాటిని ఆదాయ వనరులుగా మార్చుకోవాల్సిన సంపద సృష్టి కేంద్రాలను పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతో అవి శిధిలావస్థకు చేరుకున్నాయి. ఖర్చులతో కూడిన పని అని ఫాగింగ్ యంత్రాలను మూలన పడేశారు. కొత్త కొత్త వైరస్‌లు విష జ్వరాలతో ప్రజలను భయాందోళనలకు గురి చేస్తుంటే యంత్రాలలో చలనం లేదు. అధికారులలో కదలికలు లేవు. పాలకులలో స్పందన కానరావడం లేదు. గ్రామాలలో ఎక్కడైనా పారిశుధ్యం అధ్వాన్నంగా ఉంటే ఏఎన్ఎంలు పరిశీలించి తెలిపేందుకు ప్రభుత్వం ఒక యాప్‌ను రూపొందించింది. ఏఎన్ఎంలు పట్టించుకోలేదు. ఆ యాప్ కనిపించడం లేదు. పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఎక్కడంటే అక్కడ పారవేసినందువల్ల ఆవులు వాటిని తిని అనారోగ్యాల పాలవుతున్నారు. చాలా ఆవులు అర్ధాంతరంగా చనిపోయాయి. ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడే చెత్తను డంపింగ్ చేస్తున్నారు. పట్టణం చుట్టూ అపరిశుభ్ర వాతావరణం కనిపిస్తోంది. అధికారులు పాలకులు పట్టించుకునేది లేదు. సేకరించిన చెత్తను తరలించేందుకు పట్టణం వివారులో అధికారికంగా స్థలాన్ని కేటాయించి డంపింగ్, కంపోస్టు యార్డులను నిర్మించాల్సిన అవసరం ఉంది. అలాగే అసలు డ్రైనేజీ వ్యవస్థ లేని ఉదయగిరి పట్టణంలో సక్రమంగా డ్రైనేజీ నెట్‌వర్క్‌ను నిర్మించాల్సిన అవసరం ఉంది. పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థ, మురికి కాలువలు ఎక్కడపడితే అక్కడ చెత్త కుప్పలు కళ్ళకు కనిపిస్తున్నా అధికారులు పాలకులలో కదలికలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసహనానికి గురవుతున్నారు.

# పేదల ఇళ్లపై చంద్రబాబు అబద్ధాల పర్వం : కాకాణి




**నెల్లూరు రూరల్ డిసెంబర్ 28 ప్రభాతవార్త** పేదల ఇళ్ల నిర్మాణంపై చంద్రబాబు నాయుడు సాగిస్తున్న అసత్య ప్రచారాలను ఆధారాలతో సహా ప్రజల ముందుకు తీసుకొచ్చామని మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.చంద్రబాబు తాను నిర్మించని ఇళ్లను తన ఖాతాలో వేసుకొని ప్రచారం చేసుకోవడం పరాకాష్టకు చేరిందని కాకాణి విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి గారి పాలనలో పేదల ఇళ్ల నిర్మాణం యజ్ఞంలా సాగిందని, ఇళ్లు మాత్రమే కాకుండా పూర్తిస్థాయి కాలనీలను నిర్మించి, మౌలిక వసతులతో సహా పేదలకు అందించామని చెప్పారు. దీనికి సంబంధించిన ఫోటోలు, అధికారిక రికార్డులను మీడియా ముందు ప్రదర్శించారు.చంద్రబాబు 18 నెలల పాలనలో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని, అయినప్పటికీ నవంబర్ 12న మూడు లక్షల ఇళ్ల గృహప్రవేశాలు అంటూ హడావిడి చేయడం ప్రజలను మభ్యపెట్టడమేనని అన్నారు. నెల్లూరు జిల్లాలో 19,678 ఇళ్లు పూర్తిచేశామని చెబుతున్న చంద్రబాబు మాటలకు వాస్తవ పరిస్థితులకు పొంతన లేదని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇళ్ల నిర్మాణంపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, హౌసింగ్ అధికారుల నుంచి సమాచార హక్కు చట్టం కింద వివరాలు సేకరించినట్లు చెప్పారు. అధికారులే ఇచ్చిన సమాచారం ప్రకారం అర్బన్ ప్రాంతాల్లో మంజూరైన వేల ఇళ్లలో దాదాపు అన్నీ ప్రారంభం కూడా కాలేదని, గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత దయనీయంగా ఉందని వివరించారు. ఇంత తక్కువ నిధులు విడుదల చేసి వేల ఇళ్లు పూర్తయ్యాయని చెప్పడం ప్రజలను అవమానించడమేనని ఆయన మండిపడ్డారు.జగన్మోహన్ రెడ్డి గారి హయాంలో కోట్ల విలువ చేసే భూముల్లో పేదలకు పట్టాలు ఇచ్చి, జగనన్న కాలనీలుగా ఊర్లనే నిర్మించామని కాకాణి గుర్తు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ కాలనీలను నిర్లక్ష్యానికి గురిచేసి, కనీస వసతులు కూడా కల్పించకుండా వదిలేసిందని ఆరోపించారు.ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షలు ఇస్తామని చెప్పి, ఇప్పుడు అర్బన్‌కు 2.5 లక్షలు, గ్రామీణానికి 1.8 లక్షలకే పరిమితం చేయడం చంద్రబాబు మాయ మాటల రాజకీయానికి నిదర్శనమని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అదనపు ఆర్థిక సహాయం ఇస్తానన్న హామీ కూడా గాలిలో కలిసిపోయిందని విమర్శించారు.అమరావతి మోజుతో చంద్రబాబు పేదల గూడును మర్చిపోయారని, తన కోసం రాజమహల్‌లాంటి నివాసం కట్టుకునే ఆలోచన తప్ప పేదల ఇళ్లపై చిత్తశుద్ధి లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అధికారులపై నెపం నెట్టడం, ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపులకు పాల్పడటమే కూటమి ప్రభుత్వ విధానమని అన్నారు.ఇప్పటికే పేదలు నివసిస్తున్న ఇళ్లకు వెళ్లి గృహప్రవేశాల పేరిట ఫోటోలు దిగడం చూసి ప్రజలు విస్తుపోతున్నారని, ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి గత ప్రభుత్వ పనులను తన ఖాతాలో వేసుకోవాలని చూడటం సిగ్గుచేటని కాకాణి అన్నారు.విజిలెన్స్ విచారణల పేరుతో ఇళ్ల నిర్మాణాలను నిలిపివేసి పేదలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కూటమి పాలనలో ప్రచారాలు తప్ప అభివృద్ధి శూన్యమని విమర్శించారు. పేదల కోసం నిజమైన ఇళ్ల నిర్మాణం జగన్మోహన్ రెడ్డి గారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే జరిగిందని స్పష్టం చేశారు.

# మైనార్టీ నేత అమీర్‌బాషాకి పదవి రావటం హర్షనీయం



**మనుబోలు డిసెంబర్ 28 ప్రభాతవార్త** టిడిపి సీనియర్ మైనార్టీ నాయకులు అమీర్ బాషాకి పదవి రావడం హర్షనీయమని టిడిపినాయకులు ప్రశంసించారు. మను బో లు మండలం కాగితాలపూర్ క్రాస్ రోడ్డు లోని మామిడితోటలో ఆదివారం మధ్య హ్నం మండల టిడిపి నాయకులు సమా వేశం నిర్వహించారు. టిడిపిలో సీనియర్ నాయకుడుగా పార్టీకి ఎంతో సేవలందించిన అక్కంపేట కు చెందిన అమీర్‌బాషాకు తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధిగా నియమించారన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య మాట్లాడుతు అమీర్‌బాషా ఎన్నికల్లో పార్టీకి ఎంతో కీలకంగా వ్యవహారించారని అన్నారు. ఆయన చేసిన సేవలను ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గుర్తించుకొని పదవిని ఇచ్చారని అన్నారు. దీనితో ఆయనను పలువురు పూలమాలలు వేసి శాలువా కప్పి అభినందించారు.ఈ సందర్భంగా అమీర్‌బాషా మాట్లాడుతు తాను అక్కంపేటలో అందరిని కలుపుకొని పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు. నాకు వేణుగోపాల్‌రెడ్డి, కోదండరామిరెడ్డి సహాయసహాకారాలు అందిస్తున్నారని అన్నారు. నాకు ఇంతటి పదవి నిచ్చినందుకు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటానని అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు పొన్నలూరు రామకృ ష్ణయ్య పచ్చిపాల రామిరెడ్డి, రాయపాటి కిరణ్‌కుమార్, వెందోటి బాస్కర్‌రెడ్డి,వెడిచెర్ల వెంకటరమణారెడ్డి, దశయ్య,సుమన్,కలికి రమేష్‌రెడ్డి, కలికి సుధీర్‌రెడ్డి, చల్లగిరి ప్రసాద్,శ్రీహరినాయుడు, రఘురామ య్య,పొట్టేళ్ళ ప్రసాద్,కలికి వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాపాయం ఉంటే కేసులు పెట్టరా

## టిడిపి మండల అధ్యక్షులు పొన్నూరు



**మనుబోలు డిసెంబర్ 28 ప్రభాతవార్త** తమ నాయకుడ్ని అంతు చూస్తామని బెదిరిస్తే ప్రాణాపాయమని భావించి కేసులు పెడితే తప్పేమిటి అని టిడిపి మండల అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య ప్రశ్నించారు. ఆదివారం ఆయన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతు ఒక వ్యక్తి వల్ల ప్రాణాపాయం ఉందని కేసులు పెట్టామని పోలీసులు విచారణ చేశారని ఇందులో తప్పేమిటని అని అన్నారు.2020లో పద్దెనిమిది లక్షలా 90 వేలు వివిధ పద్దులు కింద బిల్లులు చేసుకున్నారని ఇరిగేషన్ అధికారులు చెప్పేనే మానాయకుడు ప్రెస్ మీట్ నిర్వహించారని ఆయన గుర్తు చేశారు. ఇందులో తప్పేమి లేదని అన్నారు. అనంతరం కనుపూరు ప్రాజక్టు కమీటి చైర్మన్ మస్తాన్‌నాయుడు మాట్లాడుతు తనను ఉద్దేశించి కాలువపై అవినతి చేశాడని సంస్కారం లేని భాషతో మాట్లాడెడని అన్నారు. నన్ను కించపరస్తు వ్యక్తిగతంగా దూషించారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఖండించవలసింది పోయి తగదా పెడుతున్నారని అన్నారు. ఇలాంటి సంకేతాలు ఇస్తే రాబోయే రోజులలో ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. అనంతరం కనుపూరు ప్రాజక్టు చైర్మన్ వెందోటి బాస్కర్ రెడ్డి మాట్లాడుతు గతంలో వైసిపి హయాంలో షట్టర్లు అమర్చినట్లు బిల్లులు చేసుకున్నారని విమర్శించారు.ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు పచ్చిపాల రామిరెడ్డి, రాయపాటి కిరణ్‌కుమార్, అమీర్‌బాషా, కోదండరామిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, మారంరెడ్డి రమణారెడ్డి, దండు చంద్రశేఖర్‌రెడ్డి, కలికి రమేష్‌రెడ్డి, కలికి సుధీర్‌రెడ్డి, సుమన్ ,చల్లగిరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నువ్వుల శివరామకృష్ణకు ఎమ్మెల్యేపరమార్శ

**కండలేరుడ్యాం(రాపూరు),డిసెంబరు28ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ ఇటీవల అనారోగ్యా నికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండంతో ఆదివారం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామ కృష్ణ కండలేరుడ్యాంలో నివాసం వుంటున్న శివరా మకృష్ణ నివాసానికి వెల్లి ఆయనను పరమార్శిం చా రు. ఈ సందర్భంగా ఆయన శివారమకృష్ణ ఆయన ఆరోగ్య పరిస్థితిని వాకాబు చేసి, ఆయనకు అందు తున్న వైద్యం గురించి కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు. శివరామకృష్ణ త్వరగా పూర్తి ఆరోగ్యవంతునిగా కావాలని ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ అకాంక్షించారు. ఈయన వెంట రాపూరు పిఎసిఎస్ ఛైర్మన్ దందోలు వెంకటేవ్వర రెడ్డి, రాపూరు పట్టణ అధ్యక్షుడు ఎదోటి కోటి నాయుడు, ఎస్సీ సెల్ సెక్రటరీ పచ్చిగళ్ల రత్నం, ముస్లీం మైనారిటీ నాయకుడు ఖాజా మోహిద్ధిన్, ,పచ్చా నరేష్, అవుల రమేష్ పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# ముఫ్తీ అబ్దుల్ వహాబ్ సాహబ్ మరణం ముస్లిం సమాజానికి తీరని లోటు : ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డ



**నెల్లూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త -వైద్యం** నెల్లూరు జామియా నూరుల్ హుదా అరబిక్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రముఖ ఇస్లామిక్ ధార్మిక పండితులు హజ్రత్ మోలానా ముఫ్తీ అబ్దుల్ వహాబ్ సాహబ్ మరణాన్ని పురస్కరించుకొని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ముఫ్తీ అబ్దుల్ వహాబ్ సాహబ్ మరణం ముస్లిం సమాజానికి తీరని లోటని ఆయన ఒక ప్రకటనలో సంతాపాన్ని వ్యక్తం చేశారు. మరణంతో ముస్లిం సమాజం ఒక కుటుంబ పెద్దను కోల్పోయిందన్నారు. ముఫ్తీ సాహెబ్ ధార్మిక సేవలు ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు ఆత్మ స్థైర్యం ప్రసాదించాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవానికి సందర్భంగా సీనియర్ నేతలకు సన్మానం



నెల్లూరు రూరల్ డిసెంబర్ 28 ప్రభాతవార్త నెల్లూరు నగరంలోని స్థానిక ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు షేక్ ఫయాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న సీనియర్ నేతలను ప్రత్యేకంగా సన్మానించారు.ఈ సందర్భంగా పిసిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తలారి బాల సుధాకర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కొవ్వూరు నియోజకవర్గం ఇంచార్జ్ ఏటూరు శ్రీనివాసులు రెడ్డిని ఫయాజ్ ఘనంగా సన్మానించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తూ, కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన వారి సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.షేక్ ఫయాజ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతూ పార్టీకి బలమైన పునాది వేసిన సీనియర్ నాయకులను గౌరవించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వారి అనుభవం, సేవలు రాబోయే తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత పదవులు సాధించి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వ్యవస్థాపక దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠినచర్యలు

## నూతనసంవత్సర వేడుకలపై పోలీసుల హెచ్చరిక




**కందుకూరు డిసెంబరు 28, ప్రభాతవార్త** 2026నూతన సంవత్సర వేడుకలను నిబంధన లమేరకు ఘనంగా నిర్వహించాలని కందుకూరు డీఎస్పీ సిహెచ్‌వి బాలసుబ్రహ్మణ్యం ప్రజలుకు సూ చించారు. ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరిం చా రు.ఆ దివారం ఆయన తన చాంబర్‌లో కందు కూరు ,గు డ్లూరు సీఐలు అన్వర్‌బాషా,మంగారావులతో కలసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవ త్సరవేడుకల సందర్భంగా శాంతిభద్రతల దృష్ట్యా డిశంబరు 31న కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా న్యూఈయర్ వేడుకలను నిర్వహించుకోవాలని ఆయన కోరారు.కందుకూరు డివిజన్‌పరిధిలోని కందుకూరు టౌన్ మరియు రూరల్,వలేటివారిపాలెం,లింగసముద్రం,గుడ్లూరు ఉలవపాడు మండలాల పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహించే న్యూఈయర్ వేడుకలపై గట్టి నిఘా ఏర్పాటుచేసినట్లు తెలిపారు.ఊరేగిం పులు,ఉత్స వాలు నిషేదించినట్లు తెలిపారు.బహిరంగప్రదేశాలలో మద్యం సేవించినా,మద్యం సేవించి వాహనాలు నడిపినా తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. సదరు కదలికలను డ్రోన్ కెమెరాలతో పరిశీలించనున్నట్లు తెలి పారు.పోలీస్‌పికెట్లు,పెట్రోలింగు నిర్వహించనున్నట్లు తెలిపారు.వాహనాల ర్యాష్ డ్రైవింగ్,సైలెన్సర్ లేకుండా వాహనాలు నడిపినా,నంబర్ ప్లేట్‌లేకపోయినా, మైనర్స్‌వాహనాలు నడిపినా,వాహనాలు నడిపేటపుడు పెద్దపెద్ద శబ్దాలు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.సదరు వాహనాలును, వాహనచోదకులును అదుపులోకి తీసుకొని కోర్టుఎదుట ప్రవే శపెట్టనున్నట్లు తెలిపారు.ఇందుకు కోర్టువారు బారీగా జరిమానాలు విధించనున్నట్లు ఆయన వివరిం చారు,దేవాలయాలు,ప్రార్దన మందిరాల వద్ద నిబంధనలమేరకు పూజాకార్యక్రమాలు నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.పిల్లల ప్రవర్తన పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

# ముక్కోటి ఏకాదశికి ప్రత్యేక ఏర్పాట్లు



**కోవూరు, డిసెంబరు28 ప్రభాతవార్త** : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామివారి ద్వార దర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యులు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మంగళవారం వేకువజామున 5 గంటలకే స్వామివారి వైకుంత ద్వారా దర్శన ఏర్పాట్లను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా డాక్టర్ పచ్చిపాల మల్లికార్జునరెడ్డి, గిరిజమ్మ దంపతులు వ్యవహరిస్తారన్నారు. ప్రసాదాలకు ఉభయకర్తలుగా పచ్చిపాల ఫణికుమార్‌రెడ్డి, స్వర్ణలత దంపతులు, వారి కుటుంబ సభ్యులు వ్యవహరిస్తారన్నారు. ఇప్పటికే ఈ ఆలయాన్ని కాటంరెడ్డి కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు కోట్లాది రూపాయలతో పున:నిర్మాణ కార్యక్రమాన్ని పూర్తి చేశారన్నారు. ఈ ద్వార దర్శన కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలన్నారు.

# మంగమూరులో ఆరాధన



బిట్రగుంట డిసెంబర్ 28, ప్రభాతవార్త : బ్రోగోలు మండలం, ముంగమూరు గ్రామంలో శిలువ శక్తి ప్రార్థన మందిరం నందు ఆదివారం జరిగింది. ఈ ఆరాధన కూడిక లో ముఖ్య ప్రసంగీకులుగా పాల్గొన్న పాస్టర్స్ పవర్ జాతీయ అధ్యక్షులు పులగర శోభనబాబు మాట్లాడుతూ నూతన ఆత్మ అను అంశంపై ప్రసం గించారు.క్రాస్ పవర్ మినిస్ట్రీ, సిలువ సాక్షి తెలుగు బాప్టిస్ట్ చర్చి ల క్యాలెండర్‌ను పులగర శోభనబాబు ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో పాస్టర్ కుదుముల సుమన్,కె.రజ ని,ప్రియాంక, పద్మ, కె.నరసమ్మ,మెడబల్లి.గోపి తదితరులు పాల్గొన్నారు.

# కండలేరులో 60.790 టీయంసీల నీటిమట్టం



కండలేరుడ్యాం(రాపూరు),డిసెంబరు28ప్రభాతవార్త మండలంలోని కండలేరు జళాశయంలో ఆదివారం ఉదయానికి 60.740 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు.సోమశిల..కండలేరు వరద కాలువ ద్వారా 1600 క్యూసెక్కుల నీరు జళాశయంలోకి వస్తుండగా జళాశయం నుండి హైలెవల్ కెనాల్ ద్వారా 100 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు, కండలేరు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 960 క్యూసెక్కుల చొప్పున మొత్తం 1110 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు అందజేసిన ఎమ్మెల్యే



**కావలి, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం సుపరి పాలనలో తొలి అడుగు అనే నినాదంతో నిర్వహించిన సన్మాన కార్యక్రమం ఘనం గాజ రిగింది. ఈకార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పాల్గొని పార్టీలో అత్యుత్తమ సేవలంది ంచిన ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపిపార్టీ విజయాల వెనుక కార్యకర్తల అంకితభావమే ప్రధాన శక్తిగా నిలిచిందన్నారు. పార్టీ కోసం పగలు, రాత్రి తేడా లేకుండా కష్టడ్డ ప్రతి కార్యకర్తకు ఈ గుర్తింపు చెందుతుందన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో భవిష్యత్తు నాయకులుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్‌బాబు నిలుస్తారని అన్నారు. అనుభవంతో కూడిన పాలనకు చంద్రబాబునాయుడు ప్రతీకంగా ఉంటే యువత అశయాలను ప్రతిబింబించే నాయకుడిగా లోకేష్‌బాబు ఎదుగుతున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని ప్రతి క్లస్టర్‌ను సూక్ష్మంగా అధ్యయనం చేసి రూపొందించిన ప్రణాళికలు పార్టీకి అపూర్వ విజయాన్ని అందించాయని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రచారంలో ఉపయోగించడంతో పాటు, క్షేత్రస్థాయిలో సమాచారాన్ని వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్ళడంల ఐటిడిపి విభాగం కీలకంగా పనిచేసిందన్నారు. కావలి నియజకవర్గ పరిధిలోని 12క్లస్టర్లలో ఆహర్నిశలు శ్రమించి పనిచేసిన 134మంది కార్యకర్తలకు పార్టీ తరపున గుర్తింపు లభించిందని వారందరికి ప్రశంసాపత్రాలు అందచేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అద్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలియజేసిన కందుర్తి



**కావలి, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఆశీస్సులతో నెల్లూరు పార్లమెంటు తెలుగు దేశం పార్టీ సెక్రటరీగా నియమితులైన కందుర్తి విజయ దంపతులు ఆదివారం కావలి టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యేని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి కృత జ్ఞతలు తెలిపారు. ఈస ందర్భంగా పార్టీ బాద్యతలు అప్పగించినందుకు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలియజేస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని కందుర్తి విజయ దంపతులు తెలిపారు. నెల్లూరు పార్లమెంటు పరిధిలో తెలుగుదేశం పార్టీని మరింత బలపరిచే దిశగా పనిచేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం నిబద్దతతో పనిచేసి కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. టిడిపి సిద్దాంతాలు, పార్టీ కార్యక్రమాలను ప్రజలోలకి తీసుకెళ్ళేలా సమిష్టిగా పనిచేయాలని సూచించారు.

## నేటి నుండి ప్రతి సోమవారం డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం ప్రారంభం



**నెల్లూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త -వైద్యం :** ఆదివారం విద్యుత్ భవన్, నెల్లూరు నందు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు నేటి నుండి ప్రతి సోమవారం డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వినియోగదారుల నుండి నేరుగా సమస్యలను స్వీకరించి వాటిని సత్వరంగా పరిష్కరించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతి సోమవారం ఉదయం 8.30గంటల నుండి 9.30గంటల వరకు వినియోగదారులు 0861- 2320427 నెంబర్‌కు ఫోన్ చేసి తమ విద్యుత్ సంబంధిత సమస్యలు, సూచనలు నేరుగా తెలియజేయవచ్చని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని వినియోగదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నా గురువు, మార్గదర్శకులు ముఫ్తీ అబ్దుల్ వహాబ్ సాహెబ్ మృతి సమాజానికి, నాకు వ్యక్తిగతంగా తీరని లోటు

– ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్



**నెల్లూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త -వైద్యం :** నెల్లూరు జామియా నూరుల్ హుదా అరబిక్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రముఖ ఇస్లామిక్ ధార్మిక పండితులు హజ్రత్ మౌలానా ముఫ్తీ అబ్దుల్ వహాబ్ సాహెబ్ మరణం నన్ను తీవ్రంగా కలిచివేసిందని ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. ఆయన మరణం కేవలం సమాజానికి మాత్రమే కాదని, తనకు వ్యక్తిగతంగా జరిగిన ఎంతో పెద్ద నష్టమని తెలిపారు. ముఫ్తీ అబ్దుల్ వహాబ్ తో తనకు విడదీయరాని ఆత్మీయ అనుబంధం ఉందని, వారు తనకు గురువులు, మార్గదర్శకులుగా ఉంటూ ప్రతి దశలోనూ అండగా నిలిచారని అన్నారు. వారి మరణంతో ఒక కుటుంబ పెద్దను కోల్పోయినట్లుగా భావిస్తున్నాను అని తెలిపారు. వారు స్థాపించిన విద్యా సంస్థలు, చేసిన ధార్మిక సేవలు ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. అల్లాహ్ వారికి స్వర్గప్రాప్తిని ప్రసాదించాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ తీరని బాధను భరించే శక్తిని ఇవ్వాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ యాదవ ఎంప్లాయిస్ సొసైటీ(వైఈఎస్) వారి ఆధ్వర్యంలో ఇన్‌చార్జి మేయర్‌కు సన్మానం



**నెల్లూరు, డిసెంబర్ 28, ప్రభాత వార్త - వైద్యం :** నెల్లూరు నగర ంలోని జేమ్స్ గార్డెన్ ప్రాంతంలో ఉన్న ఇన్‌చార్జి మేయర్ కార్యాల యంలో ఆంధ్ర ప్రదేశ్ యాదవ ఎంప్లాయిస్ సొసైటీ (వైఈఎస్) ఫౌండర్ అండ్ స్టేట్ ప్రెసిడెంట్ డి.వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు ఎన్.రవీంద్ర ఆధ్వర్యంలో దాదాపు 300 పై చిలుకు యాదవ ఉద్యోగులు నెల్లూరు నగర పాలక సంస్థ ఇన్‌చార్జి మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన రూప్ కుమార్ యాదవ్ చేత కేక్ కట్ చేయించి అనంతరం గజమాల వేసి, శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ యాదవ ఎంప్లాయిస్ సొసైటీ(వైఈఎస్) సభ్యులు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, జానకిరామ్, కోటేశ్వరరావు, సురేష్, మురళి, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, జగదీష్, గురు ప్రసాద్, ఆంజనేయులు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ నాయుడిని పరమార్శించిన ఎమ్మెల్యే



**కావలి,డిసెంబరు28ప్రభాతవార్త :** కావలి మాజీ మున్సిపల్ ఛైర్మన్, ప్రజా వైద్యులు డాక్టర్ ఎన్. ప్రభాకర్ నాయుడు ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాదులో చికిత్సపొంది విశ్రాంతి తీసుకుం టున్న సందర్భంగా కావలి శాసనసభ్యులుదగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి ఆదివారం కావలి రామ్మూ ర్తిపేటలోని వారి నివాసగృహానికి వెళ్లి పరమార్శించి ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకోని త్వరగా కోలుకోవాలని ప్రజలకు మునుపటి వైద్య సేవలు అందించాలని అకాంక్షించారు. అనంతరం డాక్టర్ ప్రభాకర్ నాయుడు ఎమ్మెల్యేకి పూలబోకే అందజేసి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు కావలి ప్రజలకు ఎంతో అవసరం అని త్వరగా కోలుకోని మళ్ళీ పాత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేయాలని ధైర్యం చెప్పడం జరిగిందన్నారు. డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ ఎమ్మెల్యే తనకు చేసిన సాయం మరువలేనిదని ప్రజా ప్రతినిధిగానే కాకుండా ఒక కుటుంబసభ్యుడిలా వచ్చి పరమార్శించడం తనకు ఎంతో ధైర్యాన్నిచిందని కోంత భావోద్వేగానికి గురిఐనారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికోండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబు రావు, 14వ వార్డు ఇన్‌చార్జ్ దావులూరు దేవకుమార్, 10వ వార్డు ఇన్‌చార్జ్ వల్లేరు వెంకట కిరణ్ కుమార్, రాష్ట మైనారిటీస్ కార్యదర్శి షేక్. మస్తాన్, విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి షేక్, భాషా, పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు వున్నారు.

## కూనిపాలెం టోల్‌ప్లాజా వద్ద యాక్సిడెంట్

**వలేటివారిపాలెం, డిసెంబర్ 28, ప్రభాతవార్త** వలేటివారిపాలెం మండలం కూనిపాలెం టోల్ ప్లాజా సమీపంలోని జాతీయ రహదారిపై శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. కారు– నీళ్ల ట్యాంకర్ ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలయ్యాయి. మాలకొండ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని కందుకూరు వైపు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కావలి క్రీడాకారులు జాతియ స్ధాయిలో నిలవాలి



**కావలి,డిసెంబరు28ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గంలోని క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటి జాతియ స్థాయిలో ప్రశంసలందుకోవాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి తెలియజేశారు. కావలి ఉదయగిరి రోడ్డు లోని మినీ ఎన్.ఏ.ఏ.పి స్టేడియం నందు కెసిపి క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2ను ఎమ్మెల్యే దగుమాటి ఆదివారం ప్రారంబించడం జరిగింది. . ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సహపరిచి మాట్లాడారు. యువత చదువుతో పాటు క్రీడల్లోను రాష్ట, జాతియ స్ధాయిలో కావలికి గుర్తింపు తీసుకోని రావాలని కోరారు. క్రీడాకారులు జాతియ స్ధాయిలో రాణించేలా ప్రభుత్వం తరపున అన్ని విధాల సహాకారం అందిస్తామని భరోసా కల్పించారు. ఎన్ఏఏపి క్రీడా మైదానాన్ని రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేస్‌ల సహకారంతో రూ. 2 కోట్ల 83 లక్షలతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ నిర్వహించాలంటే ఎంతో కష్టంతో కూడినదని ముందుండి నడిపిస్తున్న కెసిసి అధ్యక్షుడు సిద్ధు క్రీడలద్వారా యువతకు అవకాశాలు కల్పించడంలో చేస్తున్న కృషి అభినందనీయమని తెలియజేశారు.యువతలో క్రీడా ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కెసిసి సభ్యులు, కూటమి పార్టీల నాయకులు, క్రీడాకారులు వున్నారు.

## వైకాపా రాష్ట కార్యదర్శి విసిఆర్‌కి సన్మానం



**కొడవలూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశం,మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పిఎసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సహకారంతో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గా నియమితులైన వీరి చలపతిరావును నార్త్ రాజుపాలెం విసిఆర్ అతిథి గృహం నందు పార్టీ కార్యాలయం లో కొడవలూరు మండల అధ్యక్షుడు చిమట శేషగిరి,రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొట్టే మల్లికార్జున్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సత్కరించారు.ఈ కార్య క్రమం లో నెల్లూరు జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు బుధవరపు బాలాజీ,అనికేపల్లి వెంకటర త్నం, వేల్పుల నరసింహారావు, కొట్టే మురళి, చిమటా వెంకటేశ్వర్లు, అంచూరు బల రామయ్య, సుంకర సురేంద్ర, సుంకర సుధీర్, గాదిరాజ్ మోహన్, కృష్ణవంశీ, గాదిరాజు సూర్య పాల్గొన్నారు.

## అదనపు లోడు క్రమబద్దీకరణను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, డిసెంబరు28 ప్రభాతవార్త :** కోవూరు ఏపీఎస్‌పీడీసీఎల్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు ఏపీఈఆర్‌సీ ఆదేశాల మేరకు అదనపు లోడు క్రమబద్దీకరణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, అది ఈ నెల 31తో ముగుస్తుందని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రమేష్ చౌదరి అన్నారు. కోవూరులోని కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ గృహ విద్యుత్ వినియోగదారులు తక్కువ లోడ్ తీసుకుని అధికంగా లోడు వినియోగిస్తున్న వారు ఇటువంటి మంచి అవకాశాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. అదనపు లోడ్ ఒక కిలో వాట్‌కు 2250 రూపాయలు ఉండగా.. ప్రస్తుతం దానికి వెయ్యి రూపాయలు తగ్గించి 1250 చెల్లిస్తే సరిపోతుందన్నారు.అదనపు లోడ్ 2 కిలో వాట్‌కు 4450 రూపాయలు ఉండగా.. ప్రస్తుతం దానికి 2450 రూపాయలు తగ్గించి 2000చెల్లిస్తే సరిపోతుందన్నారు ఏపీఈఆర్‌సీ ఇచ్చిన ఇటువంటి మంచి అవకాశాన్ని ఈ నెల 31లోగా గృహవిద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నూతన బాద్యతలు స్వీకరించిన మహేష్‌నాయుడు,శివకుమార్‌రెడ్డిని సన్మానించిన బిజెపి నాయకులు



**బుచ్చి డిసెంబర్ 28 ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన పార్లపల్లి వెంకట మ హేష్‌నాయుడు, కిసాన్ మోర్చ సోషల్ మీడియా కన్వీనర్‌గా పెనుబల్లి గ్రామానికి చెందిన తాల్లపరెడ్డి శివకుమార్‌రెడ్డిని నియమిస్తు భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చ జిల్లా అద్యక్షులు తిరకాల మోహన్‌బాబు నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి చేవూరు వినయ్‌నారాయణ, బిజెపి సీనియర్‌నాయకులు,జొన్నవాడ దేవస్దానం ట్రస్టు బోర్డు మెంబర్ కీలుకుప్ప శ్రీనివాసులు నూతన పదవులు అలంకరించిన వారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా కీలుకుప్ప శ్రీనివాసులు మాట్లాడుతు బిజెపి పార్టీలో కష్టపడి పనిచేసేవారికి సముచితస్దానం ఉంటుందని అన్నారు.ఈ సందర్బంగా మహేష్‌నాయుడు,శివకుమార్‌రెడ్డి మాట్లాడుతు తమపై నమ్మకంతో ఇంతటి బాద్యతలు అప్పగించిన బిజెపి జిల్లా అద్యక్షులు శీపారెడ్డి, వంశీదర్‌రెడ్డి, కిసాన్‌మోర్చ జిల్లా అద్యక్షులు తిరకాల మోహన్‌బాబుకి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ అభ్యున్నతికి క్షేత్రస్దాయి నుండి కృషి చేస్తామని అన్నారు.

## పూర్తి అయ్యి మూడు నెలలు

– ప్రారంభానికి ఎన్ని నెలలో..




**కోవూరు, డిసెంబరు28 ప్రభాతవార్త :** కోవూరు లోని తాలూకా కార్యాలయ ప్రాంగ ణంలో గతంలో తెలుగుదేశం పార్టీ అధికా రంలో ఉన్న నేపథ్యంలో అప్పటి ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నా క్యాంటీన్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసి పనులు ప్రారం భించడం జరిగింది. అనంతరం జరిగిన ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడంతో అన్నా క్యాంటీన్ పనులకు బ్రేక్ పడింది. ఈ నేపథ్యంలో అసంపూర్తిగా ఉన్న పనులపై వార్తలో ప్రచురితమైన కథనాలకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్పందించి అసంపూర్తిగా ఉన్న అన్నా క్యాంటీన్ భవన నిర్మాణ పనులు వేగవంతం చేసేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టారు. మొత్తం ఈ పనులు పూర్తయ్యి మూడు నెలలు కావస్తున్నా ఇంతవరకు ప్రారంభం కాలేదు. పేదల ఆకలి తీర్చే ఈ అన్నా క్యాంటీన్ ఎప్పుడు ప్రారంభిస్తారో అని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

## ప్రమాద స్థితిలో ట్రాన్స్‌ఫార్మర్

– కరెంటోళ్ల జనబాటలో మారేనా..



**కోవూరు, డిసెంబరు28 ప్రభాతవార్త :** చిన్నారులకు చేతికి అందే ఎత్తులో దిమ్మె మీద ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. నిత్యం ఈ ప్రాంతం గుండా అనేకమంది భక్తులు దేవాలయానికి వచ్చి స్వామివారి దర్శనం చేసుకుంటున్నారు. స్థానిక పాటూరు రోడ్డులోని రాజరాజేశ్వరి గుడి పక్కనే చేతికి అందే ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. ఎవరైనా ఈ ట్రాన్స్‌ఫార్మర్ ముట్టుకుంటే పైకి పోవడం ఖాయం. ప్రస్తుతం కరెంటోళ్ల జనబాటలో అయినా ప్రమాద స్థితిలో ఉన్న ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను మరింత పైకి పెంచి ప్రమాదం నుంచి తప్పించాలని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు.

## దుంపల కాలువకు మోక్షం లభించేనా..?



**కోవూరు, డిసెంబరు28 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలో ప్రధాన డ్రైన్‌గా ఉంటున్న దుంపల కాలువ ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఆక్రమణలకు గురైంది. ఫలితంగా భారీ వర్షాలు పడిన నేపథ్యంలో ఈ కాలువ గుండా మురికి నీరు వెళ్లేందుకు అవస్థలు పడే పరిస్థితి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఈ ప్రాంత వాసులు కొందరు కోర్టు మెట్లు కూడా ఎక్కడం జరిగింది. ఈ నేపథ్యంలో ఇటీవల కాలంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆ ప్రాంతవాసుల కోరిక మేరకు దుంపల కాలువను పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించారు. ఆక్రమణలు తీసేందుకు గృహాల వారు కూడా అంగీకారం చూపడంతో ఎట్టకేలకు ఈ కాలువ ఆక్రమణకు ఇటీవల ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు నిశిత పరిశీలన చేపట్టి మార్కింగ్ కూడా చేపట్టారు. దీంతో ఈ కాలువ వెడల్పు అయ్యే పరిస్థితి వస్తుందని కోవూరు ప్రజలు భావిస్తున్నారు.

## అపస్మా ఆధ్వర్యంలో జిల్లా స్ధాయి క్రీడాపోటీల నిర్వహణ






**నెల్లూరు,డిసెంబరు28 ప్రభాతవార్త విద్య :** అపస్మా జిల్లాశాఖ, మైధిలి మనోహర్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డిక్రీడాప్రాంగణంలో ఆరు నియోజకవర్గాలకు చెందిన పాఠశాలల్లోని విద్యార్థులకు జిల్లా స్థాయిలో క్రీడాపోటీలను నిర్వహించారు.ఈ పోటీల్లో ముఖ్యఅతిధిగా జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీరావు పాల్గొని క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఈడిఓ మాట్లాడుతు విద్యార్థులకు చదువులతోపాటూ క్రీడల్లో కూడా రాణించాలని కోరారు. క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ ఉందని తెలిపారు. అలసిన దేహాలకు క్రీడలు మానసిక,శారీరక ఉల్లాసాన్ని అందిస్తా యన్నారు. ఒత్తిడి తట్టుకునేందుకు క్రీడలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. అపస్మా రాష్ట్ర సీనియర్ ఉపాధా ్యక్షలు నేతాజీ సుబ్బారెడ్డి, అపస్మా జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్‌లు మాట్లాడుతు జిల్లాలోని అపస్మా పాఠశాలల్లో విద్యార్థులు తొలుత మండల స్థాయి, తరువాత నియోజకవర్గస్థాయి, అందులో ఉత్తమంగా నిలిచిన వారికి ప్రస్తుతం జిల్లాస్థాయిలో క్రీడా పోటీలను నిర్వహించటం జరిగిందన్నారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని, క్రమశిక్షణతో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అనంతరం అనేక పరుగుపందెం, లాంగ్‌జంప్, ఖోఖో, కబడ్డీ, వంటి వాటిలో పోటీలను నిర్వహించిన గెలుపొందిన వారికి ఆదివారం సాయంత్రం నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో బహు మతులు అంద జేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంకటాద్రి, రమణరెడ్డి, ప్రభాకర్, నగర అధ్యక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి, దశరధరామిరెడ్డి, శ్రీమతి మైధిలి మనోహర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డికె జూనియర్ కళాశాల 29వ వార్షికోత్సవ వేడుకలు




**నెల్లూరు,డిసెంబరు28 ప్రభాతవార్తవిద్య :** దోడ్ల కౌసల్యమ్మ ప్రభుత్వ మహిళా బాలికల జూనియర్ కళాశాల 29వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం స్థానిక కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో ముఖ్యఅతిధులుగా నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ నందన్, ఆర్‌జేడీజే పద్మలు పాల్గొని జ్యోతి ప్రజ్వల గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతు విద్యార్థులు అందరూ కష్టపడి చదవి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. తాను తనగ్రామంలో మెట్ట మెదటి గ్రాడ్యుయేట్ చేసిన వ్యక్తినని, ఓ గమ్యాన్ని ఏర్పాటుచేసుకుని గ్రూప్స్‌ను సాధించటం జరిగిందన్నారు. అలాగే కళాశాల అనుభంద హాస్టల్ కు కావాల్సిన సోలార్ సదుపాయాన్ని ఆయన అందిస్తామని హామీ ఇచ్చారు. ఆర్‌జేడిజే పద్మ మాట్లాడుతు మహిళలు అన్నీ రంగాల్లో రాణిస్తున్నారన్నారు. అందరూ ఇష్టంతో చదివి సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన సంకల్ప్ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకుని మంచి మార్కులు సాధించాలన్నారు. సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రమణారెడ్డి మాట్లాడుతు వార్షికోత్సవ వేడుకల విజయవంతానికి కృషిచేసినఅ ందరికి ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, నూరాలజిస్టు దోరసానమ్మ, అద్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నేత మోర్ల భరత్ మాతృమూర్తి మృతి

### పరామర్శించిన మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి



**బుచ్చి డిసెంబర్ 29 ప్రభాతవార్త** వైసిపి మున్సిఫల్ విభాగం నెల్లూరు ప్రధాన కార్యదర్శి మోర్ల భరత్ మాతృమూర్తి,18 వ వార్డు కౌన్సిలర్ మోర్ల జయంతి అత్తగారైన మోర్ల నాగభూషణమ్మ (69) బుచ్చిలో మృతి చెందారు. విషయం తెలుసుకొని మాజీ మం త్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి బుచ్చిలో వారి స్వగృహానికి వచ్చి మోర్ల నాగభూష ణ మ్మ పార్థివదేహానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు తన ప్రగఢా సాను భూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి వీరి చలపతిరావు, నియోజకర్గ పరిశీలకులు కొండూరు అనీల్‌బాబు, కన్వీనర్లు షేక్ షాహుల్, చెర్లో సతీష్‌రెడ్డి, వైసిపి సీనియర్‌నాయకులు గుప్పగుంట విజయబాస్కర్‌రెడ్డి, కలువా బాలశంకర్‌రెడ్డి, తదితరులున్నారు.